RNI No.: TELTEL/2023/90269

# తెలంగాణ షాన్

ప్రతి పదం ప్రజల పక్షం

తెలుగు దిన పత్రిక

TELANGANA SHAAN

Telugu Daily

విలేకరులు కావలెను

తెలంగాణ షాన్

తెలుగు దినపత్రిక

నందు రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ ఇన్చార్జ్‌లు
మండలాల వారిగా విలేకరులు కావలెను

ఆసక్తి గల యువతీ యువకులు

సంప్రదించవలసిన మొబైల్ నెంబర్: 99637 08331

| Malkajgiri | Volume: 3 Issue: 221 | Sunday, December 14, 2025 | Editor: RAMANCHARLA SRIKANTH | Pages: 4 | Rs. 4/- |
|---|---|---|---|---|---|
| మల్కాజిగిరి | సంపుటి : 3 సంచిక : 221 | ఆదివారం, డిసెంబర్ 14, 2025 | ఎడిటర్: రామన్‌చర్ల శ్రీకాంత్ | పేజీలు : 4 | వెల : రూ.4 /- |

### కామ్రేడ్ల కంచుకోటలో కాషాయ జెండా..

## మోదీ సంచలన ట్వీట్..




**తిరువనంతపురం:** కేరళలోని తిరువనంతపురంలో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ నేత ృత్వంలోని ఎన్డీఏ జయకేతనం ఎగురవేసింది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి ప్రజలకు ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు అని ఆయన అభిప్రాయపడ్డారు. 'తిరువనంతపురం ప్రజలకు ధన్యవాదాలు! నగర కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ–ఎన్డీఏ కు ఆధిక్యం లభించడం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు. రాష్ట్ర అభివ ృద్ధి ఆకాంక్షలను మా పార్టీ మాత్రమే తీర్చగలదని ప్రజలు భావిస్తున్నారు. ఈ శక్తిమంతమైన నగరాభివ ృద్ధికి, ప్రజలకు జీవన సౌలభ్యాన్ని పెంపొందించేందుకు మా పార్టీ కృషి చేస్తుంది. ఈ ఎన్నికల్లో అదుతే ఫలితాలను సాధించడంలో శ్రమించిన బీజేపీ కార్యకర్తలందరికీ నా క ృతజ్ఞతలు. అట్టడుగు స్థాయి నుంచి పనిచేయడంలో కార్యకర్తల దీర్ఘకాల క ృషి, పోరాటాలను నేడు మనం గుర్తుచేసుకోవాలి. మన కార్యకర్తలే మనకు బలం' అని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో.. 101 వార్డుల్లో ఎన్డీఏ 50 స్థానాలను గెలుచుకుని చారిత్రక విజయం సాధించింది. అక్కడ అధికారంలో ఉన్న లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ కేవలం 29 వార్డులకు పరిమితమైంది. ఇక.. కాంగ్రెస్ నేత ృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ 19 స్థానాలను సొంతం చేసుకోగా.. స్వతంత్ర అభ్యర్థులు రెండు వార్డులను కైవసం చేసుకున్నారు.

**సీన్ రివర్స్..**

2020లో జరిగిన ఇదే ఎన్నికల్లో.. ఎల్‌డీఎఫ్ 52 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే 33 స్థానాల్లో, యూడీఎఫ్ 10 చోట్ల గెలుపొందాయి. అయితే.. 2026లో కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యం సాధించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సుమారు నాలుగు దశాబ్దాల అనంతరం.. కమ్యూనిస్టు కంచుకోటలో కాషాయ జెండా ఎగరడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి.

## క్యూఆర్ కోడ్ శాలువాను ఆవిష్కరించిన కెటిఆర్



సాంకేతికతను, మగ్గాన్ని జోడించి సిరిసిల్లకు చెందిన ప్రముఖ నేతన్న నల్ల విజయ్ కుమార్ రూపొందించిన 'క్యూఆర్ కోడ్' శాలువాను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నంది నగర్‌లోని నివాసంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ ప్రతిభను కెటిఆర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నేతన్న నల్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ, తన నాన్న గతంలో అగ్గిపెట్టెలో పట్టే చీరను తయారు చేశారని, ఆయనే తనకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. గతంలో తాను రంగులు మారే చీరను, అగ్గిపెట్టెలో పట్టే చీరను తయారు చేసినప్పుడు, అప్పటి సిఎం కెసిఆర్ చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకోవడం తన అద ృష్టం అని గుర్తు చేసుకున్నారు. కెసిఆర్ తెలంగాణకు చేసిన అభివ ృద్ధిని, మన వారసత్వ సంపదను పది మందికి తెలియజేయాలనే ఆలోచనతోనే ఈ క్యూఆర్ కోడ్ శాలువాను రూపొందించినట్లు తెలిపారు. సిరిసిల్ల ఎప్పుడూ కొత్త ఆవిష్కరణలకు అడ్డా అని నిరూపించడమే తన లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ అదుతే ఆవిష్కరణను కెటిఆర్ ద్వారా కెసిఆర్‌కు అందించాలనే తన కోరిక అని చెప్పారు. అందుకు కెటిఆర్ స్పందిస్తూ తప్పకుండా ఈ శాలువాను కెసిఆర్‌కు అందజేస్తానని హామీ ఇచ్చారు. నేతన్నలకు కెటిఆర్ ఎల్లప్పుడూ అండగా ఉంటూ ప్రోత్సహిస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని అదుతేాలు స ృష్టిస్తామని విజయ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు జాన్సన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**శాలువా ప్రత్యేకతలు**

'పోగు బంధంతో ఫోన్ బంధం' అనే కాన్సెప్ట్‌తో విజయ్ కుమార్ ఈ శాలువాను రూపొందించారు. శాలువాపై నేసిన క్యూఆర్ కోడ్‌ను మొబైల్ ఫోన్‌తో స్కాన్ చేయగానే తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ప్రముఖ దేవాలయాలు, చారిత్రక కట్టడాలు కనిపిస్తాయి. అంతేకాకుండా, కెసిఆర్ హయాంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టుల గొప్పతనాన్ని, యాదాద్రి ఆలయ వైభవాన్ని తెలిపేలా ఈ కోడ్‌ను తీర్చిదిద్దారు. కేవలం 15 రోజుల వ్యవధిలో ఇంతటి అదుతేమైన శాలువాను విజయ్ కుమార్ రూపొందించడం విశేషం.

## ఉదయం వినతి.. సాయంత్రానికి రోడ్డు మంజూరు చేసిన పవన్ కళ్యాణ్..

**అమరావతి:** ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టును డిసెంబర్ 12వ తేదీ ఉదయం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా అమరాపురం మండలంలోని మారుమూల గ్రామం తంబాళహట్టికి చెందిన జట్టు కెప్టెన్ దీపిక తన గ్రామం రోడ్ల పరిస్థితి వివరించి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పవన్ కళ్యాణ్‌కు తెలిపారు. గ్రామానికి రోడ్డు వేయాలని వినతి చేశారు. అయితే, తాను వెంటనే చర్యలు తీసుకుంటానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.

దీపిక విజ్ఞప్తిని స్వీకరించిన పవన్ కళ్యాణ్ ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. గ్రామానికి నాణ్యమైన రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయం విజ్ఞప్తి చేయగా.. ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇచ్చేలా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవడంతో దీపికతో పాటు ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



కాగా, మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో డిసెంబర్ 12వ తేదిన క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించారు. ఒక్కో క్రికెటర్‌కు రూ. 5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. అంతేకాకుండా, ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను కూడా అందించి వారిని ప్రత్యేకంగా సత్కరించారు.

### మెస్సీ కోల్‌కతా పర్యటనలో...


## గందరగోళం

**కోల్‌కతా:** అర్జెంటినా ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీ భారత్ పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. ఆయన ప్రస్తుతం కోల్‌కతాలో పర్యటిస్తున్నారు. అయితే కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంకి వచ్చిన మెస్సీని చూసేందుకు పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారు. మెస్సీ మ్యాచ్ ఆడకుండానే అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో అభిమానులు ఆగ్రహానికి గురయ్యారు. ఫ్యాన్స్ గొడవ చేయడంతో సొరంగం ద్వారా మెస్సీ టీమ్ బయటకు వెళ్లిపోయింది. దీంతో ఫ్యాన్స్ స్టేడియంలోని సీట్లను ధ్వంసం చేశారు. గ్రౌండ్‌లోకి కుర్చీలు, వాటర్ బాటిళ్లు విసిరేశారు. బారికేడ్లు దాటుకొని చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. మైదానంలోకి వెళ్లి టెంట్లు, బోర్డులు ధ్వంసం చేశారు. పోలీసులు ప్రస్తుతం అభిమానులను అదుపు చేస్తున్నారు.



## లియోనల్ మెస్సికి సారీ చెప్పిన సీఎం మమతా బెనర్జీ

**కోల్‌కతా:** ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి భారత పర్యటనకు వచ్చిన సంగతి తెలిసిందే. మూడు రోజుల పాటు ఆయన ఇండియాలో పర్యటించనున్నారు. శనివారం కోల్‌కతాతో పాటు హైదరాబాద్‌లో ఆయన పర్యటించనున్నారు. ఈ ఉదయం కోల్‌కతాలో ఏర్పాటు చేసిన తన విగ్రహాన్ని వర్చువల్‌గా ఆవిష్కరించారు. అనంతరం సాల్ట్ లేక్ స్టేడియానికి ఆయన వెళ్లారు. కేవలం 10 నిమిషాలు మాత్రమే ఆయన అక్కడ ఉన్నారు. ఆ వెంటనే అక్కడినుంచి వెళ్లిపోయారు. ఆయనను చూడ్డానికి వచ్చిన ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. మ్యాచ్ ఆడతానని చెప్పి ఆడకుండా వెళ్లిపోయాడని ఫ్యాన్స్ తీవ్ర స్థాయిలో రెచ్చిపోయారు. ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్టేడియంలో కుర్చీలు విరగ్గగొట్టారు. విరగ్గొట్టిన కుర్చీలను సాల్ట్ లేక్ స్టేడియంలోని ట్రాక్‌పై పడేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక, ఈ సంఘటనపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. మెస్సికి క్షమాపణ చెప్పారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'సాల్ట్ లేక్ స్టేడియంలో నిర్వాహణ లోపం గురించి తెలిసి షాక్‌కు గురయ్యాను. బాధ కూడా వేసింది. నేను స్టేడియానికి వస్తూ ఉన్నాను. లియోనల్ మెస్సి, స్పోర్ట్స్ లవర్స్, మెస్సి ఫ్యాన్స్‌కు క్షమాపణ



చెబుతున్నాను. ఈ సంఘటనపై నేను ఎంక్వైరీ కమిటీ వేస్తున్నాను. కమిటీ ఈ సంఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటాము. మరో సారి స్పోర్ట్స్ లవర్స్‌కు నా హ ృదయ పూర్వక క్షమాపణలు చెబుతున్నాను' అని ఆమె అన్నారు. కాగా, మరికాసేపట్లో మెస్సి హైదరాబాద్ బయలుదేరుతారు. రాత్రి ఏడు గంటల సమయంలో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో పాల్గొంటారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మెస్సితో ఫుల్‌బాల్ ఆడనున్నారు.

## కోల్‌కతాలో మెస్సీ 'గోట్ ఇండియా టూర్' ఆర్గనైజర్ అరెస్ట్

**కోల్‌కతా:** దిగ్గజ ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనెల్ మెస్సీ గోట్ ఇండియా టూర్ లో భాగంగా కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి తాజాగా.. మెస్సీ ఈవెంట్ ఆర్గనైజర్ శతద్రు దత్తాను అరెస్ట్ చేశారు పోలీసులు. మెస్సీ పాల్గొన్న కార్యక్రమాన్ని నిర్వహించడంలో విఫలమైనందుకు గానూ.. ఆయన్ను బాధ్యుణ్ని చేస్తూ అరెస్ట్ చేసినట్టు కోల్‌కతా లా అండ్ ఆర్డర్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ జావేద్ షమీమ్ ధ ృవీకరించారు.

**టికెట్ అమౌంట్ రీఫండ్.!**

మెస్సీ రాక నేపథ్యంలో.. సాల్ట్ లేక్ స్టేడియాని కి అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. షెడ్యూల్ ప్రకారం.. మెస్సీ అక్కడ ఓ ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్ అడాల్సిఉంది. ఈ మ్యాచ్ ద్వారా అర్జెంటీనా దిగ్గజంను ప్రత్యక్షంగా చూడాలనే కాంక్షతో ఒక్కొక్కరు రూ. 5 వేల నుంచి రూ. 25 వేల వరకూ వెచ్చించి టికెట్ కొనుగోలు చేశారు అభిమానులు. అయితే.. స్టేడియంలో ఒక్కసారిగా గందరగోళ పరిస్థితులు తలెత్తడంతో మ్యాచ్ ఆడకుండానే వెనక్కు వెళ్లిపోయాడు మెస్సీ. తమ అభిమాన క్రీడాకారుడి ఆటను చూద్దామని వచ్చిన ఫ్యాన్స్ తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆగ్రహానికి లోనై.. సీట్లు ధ్వంసం చేసి, బాటిళ్లు విసిరేసి నిరసనకు దిగారు. మరికొందరైతే బారికేడ్లు దాటి స్టేడియంలోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా.. పోలీసులు రంగంలోకి దిగి అడ్డుకున్నారు. అయితే.. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్టు ఏడీజీ




తెలిపారు. స్టేడియానికి హాజరైన ప్రేక్షకులకు నిర్వాహకులు డబ్బు రీఫండ్ చేస్తారని ఏడీజీ అన్నారు.

ఈ విషయమై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ.. మెస్సీకి 'ఎక్స్' మాధ్యమం వేదికగా క్షమాపణలు చెప్పారు. స్టేడియంలో నిర్వాహణ లోపం గురించి తెలిసి షాక్‌కు గురైనట్టు తెలిపిన ఆమె.. ఈ విషయమై చింతిస్తున్నట్టు తెలిపారు. మెస్సీ సహా స్పోర్ట్స్ లవర్స్, ఫ్యాన్స్‌కు సారీ చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సంఘటనపై విచారణ కమిటీని నియమిస్తున్నట్టు తెలిపారు. ఆ కమిటీ పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టనుందని చెప్పారు మమత.

## అవగాహన ఉన్నోడు అలా పోస్టులు పెడతారా?: ఈటల

**హైదరాబాద్:** అవగహన లేని పిచ్చోళ్లు పోస్టులు పెట్టారని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ తెలిపారు. ఈ పోస్టులపై పార్టీ తేలుస్తుంది.. టైమ్ విల్ డిసైడ్ అన్నారు. బిజెపి ఎంపి ఆటల రాజేందర్ హాట్ కామెంట్స్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బండి సంజయ్ పిఆర్వో పోస్టులపై ఈటల అసహనం వ్యక్తం చేశారు. అవగాహన ఉన్నోడు అలా పోస్టులు పెడతారా? అని ప్రశ్నించారు.



సందర్భం వచ్చినప్పుడు అన్నీ చెప్తానని, పంచాయితీ ఎన్నికలయ్యాక హైకమాండ్ కు వివరిస్తానని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# తెలంగాణ షాన్

## సంపాదకీయం

### శత వసంతాల..

# మాలపల్లి నవల

గాంధేయ వాదిగా, న్యాయ వాదిగా, సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్య యోధుడుగా, ఉద్యమ నాయకునిగా, స్త్రీ విద్య ప్రోత్సాహికునిగా, కాంగ్రెస్ నేతగా, దళిత జనోద్ధారకునిగా, ప్రధానంగా తెలుగు నవలా సాహిత్య వైతాళికుడుగా ఉన్నవ లక్ష్మీ నారాయణ తెలుగు వారికి సుపరిచితుడే. ముఖ్యంగా నాటి సాంఘిక దురాచారాలను ప్రతిబింబించే, మాలపల్లి నవల నాడు ఒక సంచలనమే. సాంఘిక, ఆర్థిక అసమానతలను తొలగించి, కుల వ్యవస్థను నిరసించి, అందరూ సమానులే అన్న భావనతో, అగ్రవర్ణాలు, హరిజనులు అందరూ కలసి మెలసి ఉండాలని కోరుకుంటూ, "మాలపల్లి" అనే విప్లవాత్మకమైన నవలను రచించడం, తన దృక్పథానికి మద్దతుగా, "సహ పంక్తి భోజనాలు" నిర్వహించడం ఆ రోజులలో సాహసమే. మాలపల్లి తెలుగు సాహితీ చరిత్రలోనూ, సామాజిక దృక్పథంలోనూ ఒక నూతన ఒరవడిని సృష్టికి, చర్చోప చర్చలకు కారణభూతమైంది. ఒక దళిత కుటుంబం సమా జంలో కలిసి మెలసి ఉండడానికి చేసే ప్రయత్నం, సదరు ప్రయత్నంలో ఎదురైన చేదు అనుభవాలు, ఆ అనుభవాలతో రాటుదేలిన వ్యక్తులు చైతన్యమై సంఘటితమై సమాజంలో నిర్లక్షం చేయబడ్డ తమ ఉనికి కోసం, మెరుగైన స్థానం కోసం చేసే పోరాటాలు వంటి అంశాలతో మాలపల్లి నవలలోని పాత్రలు ఉదాత్తంగా చిత్రీకరించ బడ్డాయి. సామాజిక మార్పు కోసం బలహీన దళిత, పీడిత వర్గాలు చైతన్యంతో సుసంఘటితం కావాలని, పోరాటా లకు సిద్దపడాలని మాలపల్లి ప్రబోధించింది. 1922లో పల్నాడు పుల్లరి సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టయి రాయ వెల్లురు జైలుకు ఉన్నవ లక్ష్మీనారాయణ తరలించ బడిన సమయం లోనే అక్కడే తన లక్ష్య సాధనకై విప్లవాత్మకమైన తెలుగు నవలా సాహిత్యంలో చిరస్మరణీయమైన 'మాలపల్లి' నవలను ఆయన రచించారు. మాలపల్లి నవల దళిత కుటుంబాన్ని ప్రధాన కథాశంగా రచించిన తొలి రాజకీయ నవల. 1922 లో మాలపల్లి నవలను బెల్లంకొండ రాఘవరావు ముద్రించగా, మద్రాసు ప్రభుత్వం మాలపల్లి నవలపై నిషేధం విధించింది. రాజకీయ వాతావర ణాన్ని, గాంధీ మహాత్ముని ఆశయాల్ని, తెలుగువారి జీవన విధానాన్ని ప్రతిబింబించిన నవల మాల పల్లి. ఆ నవలలో సాంఘిక దురాచారాలు, జాతీయ సత్యాగ్రహ ఉద్యమాలు, వర్ణ , వర్గ వ్యత్యాసాలు తదితర ఆ నాటి పరిస్థితులను కల గలిపి, కళ్ళకు కట్టినట్లు ఉన్నవ చిత్రించడం విశేషం. ఆనాడు హరిజనుల కుటుంబ గాథను ఇతివృత్తంగా ఎన్నుకొని నవల వ్రాయడమే సాహసం. 1926 లో మద్రాసు శాసన మండలిలో మాలపల్లి నిషేధంపై చర్చలు జరగడం, 1928 లో కొన్ని మార్పులతో మాలపల్లి ప్రచురణకు తిరిగి అనుమతి లభించడం, మద్రాసు ప్రభుత్వం ఆంధ్ర విశ్వ విద్యాలయం మాలపల్లిని ప్రచురించి, ఆ నవలను పాఠ్య గ్రంథంగా ఎంపిక చేయడం, 1936 లో మద్రాసు ప్రభుత్వం మాలపల్లి నవలపై రెండోసారి నిషేధం తెలిపి ఆ నవలను పాఠ్య గ్రంథంగా తొలగించడం, 1937లో చక్రవర్తుల రాజగోపాలాచారి మద్రాసు ప్రధానిగా ఎన్నికైనప్పుడు తొలి కాంగ్రెసు మంత్రి వర్గంచే మాలపల్లి నవలపై నిషేధపు ఉత్తర్వులను రద్దు చేయించడం క్రమానుగతంగా జరిగి పోయాయి. సామాన్య ప్రజల సంక్షేమం, అభ్యుదయాన్ని కోరే కవిత్వం ప్రజలకు సులభంగా అర్థమయ్యే వాడుక భాషలో ఉండాలన్న లక్ష్యంతో మాలపల్లి నవలలో చరమ గీతం, సమతా ధర్మం అనే రెండు గేయ కవితల్ని సామాన్య ప్రజలకు అర్థమయ్యే నిత్య వాడుక భాషలో జానపద గేయ రీతుల్లో రచించాడు. ఆ నవలకు కాశీనాథుని నాగేశ్వర రావు పీఠిక వ్రాస్తూ, "ఆంధ్ర సాహిత్య హృదయ పరిణామా న్ని గ్రహించడానికి మాలపల్లి ఉత్తమ కావ్యం అని, తెనుగు మాటలు, తెనుగు దేశము, తెనుగు హృదయము, తెనుగు సంకల్పము, మాలపల్లి నవలకు అనిర్వచనీయ ప్రతిభను సమ కూర్చాయి" అని కొనియాడాడు. అందుకే తెలుగు సాహిత్యంలో వచ్చిన తొలి విప్లవ నవలగా గుర్తింపు పొందింది. ఆయన సాహిత్యం ద్వారా హరి జనోద్ధరణకు కృషి చేశాడు. గుంటూరులో శ్రీ శారదా నికేతన్ ను స్థాపించి, స్త్రీ విద్యను ప్రోత్సహించాడు. కందుకూరి వీరేశలింగం పంతులు అధ్యక్షతలో తొలి వితంతు వివాహం జరిపించిన సంస్కర్తగా నిలిచాడు. రష్యాలో 1917లో జరిగిన బోల్షవిక్ విప్లవం వల్ల స్ఫూర్తి పొందిన మొదటి తెలుగు కవి ఉన్నవ. కూలీల పక్షం వహించి కవులు రచనలు చేయడానికి ప్రేరణ నిచ్చింది సదరు రష్యా విప్లవ ప్రభావమే. ఉన్నవ... మాల పల్లి, నాయకురాలు, బుడ బుక్కల జోస్యం, స్వరాజ్య సోధి, భావ తరంగాలు తదితర రచనలు చేశాడు. గాంధేయ వాదిగా, సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్య యోధు నిగా తెలుగు నవలా సాహిత్య వైతాళికుడుగా కీర్తి పొందిన ఉన్నవ లక్ష్మీనారాయణ గుంటూరు జిల్లా అప్పటి సత్తెనపల్లి తాలూకా వేములూ రు పాడు గ్రామంలో 1877 డిసెంబరు 4న జన్మించి, 1958 సెప్టెంబరు 25 న మరణించాడు.

1922లో పల్నాడు పుల్లరి సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టయి రాయ వెల్లురు జైలుకు ఉన్నవ లక్ష్మీనారాయణ తరలించ బడిన సమయం లోనే అక్కడే తన లక్ష్య సాధనకై విప్లవాత్మకమైన తెలుగు నవలా సాహిత్యంలో చిరస్మరణీయమైన 'మాలపల్లి' నవలను ఆయన రచించారు. మాలపల్లి నవల దళిత కుటుంబాన్ని ప్రధాన కథాశంగా రచించిన తొలి రాజకీయ నవల. 1922 లో మాలపల్లి నవలను బెల్లంకొండ రాఘవరావు ముద్రించగా, మద్రాసు ప్రభుత్వం మాలపల్లి నవలపై నిషేధం విధించింది. రాజకీయ వాతావర ణాన్ని, గాంధీ మహాత్ముని ఆశయాల్ని, తెలుగువారి జీవన విధానాన్ని ప్రతిబింబించిన నవల మాల పల్లి. ఆ నవలలో సాంఘిక దురాచారాలు, జాతీయ సత్యాగ్రహ ఉద్యమాలు, వర్ణ , వర్గ వ్యత్యాసాలు తదితర ఆ నాటి పరిస్థితులను కల గలిపి, కళ్ళకు కట్టినట్లు ఉన్నవ చిత్రించడం విశేషం. ఆనాడు హరిజనుల కుటుంబ గాథను ఇతివృత్తంగా ఎన్నుకొని నవల వ్రాయడమే సాహసం.

# జమ్మిగడ్డను ప్రత్యేక డివిజన్‌గా ప్రకటించాలి

### -జమ్మిగడ్డ వాసుల రిలే నిరాహార దీక్ష



**కాప్రా డిసెంబర్ 13**

కాప్రా సర్కిల్ పరిధిలోని జమ్మిగడ్డను ప్రత్యేక డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జమ్మిగడ్డ వాసులు రిలే నిరాహార దీక్షకు దిగారు. జమ్మిగడ్డ ప్రాంతంలో ప్రస్తుతం 20 వేలకుపైగా ఓటర్లు ఉండగా, దాదాపు 40 వేల మంది జనాభా నివసిస్తున్నారని దీక్షకారులు తెలిపారు. ఇంత పెద్ద జనాభా ఉన్నప్పటికీ మౌలిక వసతులు, పరిపాలనా సేవలు సరైన స్థాయిలో అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.జనాభా పెరుగుదలతో పాటు కాలనీల విస్తరణ వేగంగా జరుగుతున్నప్పటికీ, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలు తగినంతగా అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. చిన్న సమస్యకైనా సంబంధిత అధికారులను ఆశ్రయించాల్సి వస్తోందని, ఫిర్యాదులు చేసినా పరిష్కారం ఆలస్యమవుతోందని వాసులు ఆరోపించారు. పరిపాలనా పరంగా జమ్మిగడ్డను మరో డివిజన్‌పై ఆధారపడి ఉంచడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రత్యేక డివిజన్ హోదా కల్పిస్తే పరిపాలన ప్రజలకు మరింత చేరువ అవుతుందని, సమస్యల పరిష్కారం వేగవంతమవుతుందని దీక్షకారులు అభిప్రాయపడ్డారు. ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటయితే ప్రత్యేక కార్పొరేటర్, కార్యాలయ సిబ్బంది అందుబాటులోకి రావడంతో అభివృద్ధి పనులు సమర్థవంతంగా జరిగే అవకాశముందని వారు చెప్పారు. దీని వల్ల జమ్మిగడ్డ ప్రాంతం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ డిమాండ్‌ను ఏకస్వరంగా వినిపించారు. "జమ్మిగడ్డకు ప్రత్యేక డివిజన్ కావాలి" అంటూ నినాదాలు చేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారు. ప్రజల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి జమ్మిగడ్డను ప్రత్యేక డివిజన్‌గా ప్రకటించాలని వాసులు గట్టిగా డిమాండ్ చేశారు.

# కీర్తి శేషులు మన్నే సుబ్రమణ్యం సంవత్సరికం నివాళి





**కాప్రా నవంబర్ 13**

యం పవర్ ఇండస్ట్రీస్ యం డి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం, ఆపద్బాంధవుడు, నిరుపేదలకు ఆపన్నహస్తం అందించిన మహానుభవుడు తనను నమ్మిన వారికి అండగా నిలిచే నిజమైన స్నేహితుడు చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరిని ఆప్యాయంగా పలకరించే ఆప్త మిత్రుడు కీర్తి శేషులు శ్రీ మన్నే సుబ్రమణ్యం సంవత్సరికం సందర్భంగా వారి కంపెనీ బోగారం యం పవర్ ఇండస్ట్రీస్ లో వారి కుమారుడు మన్నే నాగ ఫణీంద్ర ఏర్పాటు చేసిన సంతాప సభలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలోసింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, టి జి కె మూర్తి, %ex% కౌన్సిలర్ గడ్డమిధి రాములు యాదవ్ , నీరు కొండ సతీష్ బాబు,పారిశ్రామిక వేత్తలు పోలేపల్లి కొండలరావు ,చనుమోలు నాగభూషణం, గొట్టిపాటి వెంకటేశ్వరావు, నాగరాజు, ప్రబంధకం కిషోర్, హరీష్, వల్లూరి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# నకిలీ నెయ్యి తయారీదారు అరెస్ట్: మార్కెట్‌లో 200 కేజీల కల్తీ నెయ్యి సీజ్

**సికింద్రాబాద్: తెలంగాణ షాన్, డిసెంబర్ 13:**

కల్తీ నెయ్యిని తయారు చేసి విక్రయిస్తున్న ఒక వ్యక్తిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇతని వద్ద నుంచి సుమారు 200 కిలోల కల్తీ నెయ్యిని, తయారీకి ఉపయోగించిన సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 1,50,000/- ఉంటుందని అంచనా.వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ సిటీ కమిషనర్ టాస్క్‌ఫోర్స్, నార్త్ జోన్ టీమ్‌కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, మార్కెట్ పోలీసులు సికింద్రాబాద్‌లోని సెకండ్ బజార్‌లో సంయుక్త దాడి నిర్వహించారు. ఈ దాడిలో అన్నామలై సైనాథన్ (68) అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఇతను సెకండ్ బజార్‌లో నివాసం ఉంటూ, గతంలో టిఫిన్ సెంటర్ నడిపేవాడు.ఆర్థిక ఇబ్బందులతో అక్రమ దారివ్యాపారం ఆగిపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న అన్నామలై, సులువుగా డబ్బు సంపాదించేందుకు అక్రమ మార్గాన్ని ఎంచుకున్నాడు. మార్కెట్‌లో ఆవు నెయ్యికి ఉన్న డిమాండ్‌ను ఆసరాగా తీసుకుని, తన నివాసంలోనే కల్తీ నెయ్యిని తయారు చేయడం ప్రారంభించాడు. కొబ్బరి నూనె, పామాయిల్, డాల్డా వంటి వనస్పతి నూనెలు, మరియు ఫుడ్ కలరింగ్‌ను ఉపయోగించి ఈ నకిలీ నెయ్యిని తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.?తయారు చేసిన కల్తీ నెయ్యిని ఆవు నెయ్యిగా నమ్మించి, ఒక్కో కిలో రూ. 600/- చొప్పున స్థానిక మార్కెట్‌లో సాధారణ ప్రజలకు మరియు పూజా సామగ్రి దుకాణాలకు ఒక లీటరు ప్యాకెట్లలో విక్రయిస్తున్నాడు.ఈ అక్రమ కార్యకలాపాల ద్వారా నిందితుడు ప్రజలను మోసం చేయడమే కాక, వారి ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టాడు. నిందితుడిపై మార్కెట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకున్నారు.సీజ్ చేసిన వస్తువులు. కల్తీ నెయ్యి సుమారు 200 కేజీలు ఒక తూకం యంత్రం ఒక ప్యాకింగ్ యంత్రం




ప్యాకింగ్ కవర్లు ఒక సెల్ ఫోన్ టాస్క్‌ఫోర్స్, మార్కెట్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఈ ఆపరేషన్‌లో కె. చంద్ర శేఖర్ (ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్),వి. రామ్ చందర్ (ఎస్‌హెచ్ఓ, మార్కెట్ పోలీస్ స్టేషన్), శ్రీ సాయి నాథ్ రెడ్డి (ఎస్.ఐ. ఆఫ్ పోలీస్, నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్) మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రిపదవిపై దానం కన్ను...



**హైదరాబాద్ :** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ రాజకీయమే వేరు. ఎక్కడ అధికారం ఉంటే ఆయన అక్కడుంటారనేది పొలిటికల్ సర్కిల్స్‌తో పాటు..పబ్లిక్ టాక్. ఆ చర్చకు తగ్గట్లే2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి గెలిచిన దానం నాగేందర్..కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే కారు పార్టీకి గుడ్ బై చెప్పి హస్తం పార్టీలో చేరిపోయారు. ఆ తర్వాత లోక్సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ కూడా చేశారు దానం. కానీ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమిపాలవ్వడంతో దానం నాగేందర్కు కాంగ్రెస్ పార్టీ పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదన్న చర్చ జరుగుతూ వస్తోంది. ఇదే సమయంలో పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు సీరియస్గా రియాక్ట్ కావడంతో ఇప్పుడు స్పీకర్ కఠిన నిర్ణయం తీసుకోబోతున్నారని అంటున్నారు. మిగతవారి సంగతి ఎలా ఉన్నా దానం నాదేంగర్పై మాత్రం కచ్చితంగా అనర్హత వేటు పడుతుందన్న టాక్ వినిపిస్తోంది.పార్టీ ఫిరాయింపు ఎపిసోడ్లో దానం నాగేందర్పై అనర్హత వేటు పడితే నిబంధనల ప్రకారం..ఇమిడీయేట్గా ఆయన మళ్లీ పోటీ చేసే అవకాశం ఉండదని న్యాయ నిపుణులు చెబుతున్న మాట. అందుకే పార్టీ ఫిరాయింపులపై స్పీకర్ నిర్ణయం తీసుకునేలోపే దానంతో రాజీనామా చేయిస్తారన్న చర్చ జరిగింది. కానీ కాంగ్రెస్ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకోకపోవడంతో దానంలో టెన్షన్ మొదలైందట. అనర్హత వేటు నుంచి తప్పించుకోవడానికి ఎమ్మెల్యే పదవికి రిజైన్ చేయడానికి రెడీ అంటూ ఆయనే స్వయంగా లీకులు ఇచ్చారు. ఆ తర్వాత ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని పార్టీ పెద్దల దగ్గర ప్రతిపాదన పెడుతున్నట్టు ప్రచారం చేశారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేయడానికి రెడీ అంటూ స్టేట్మెంట్లు ఇచ్చేశారు. అందుకు అనుగుణంగా తనదైన స్టైల్లో ఢిల్లీ లెవల్లో ప్రయత్నాలు చేశారు దానం. తనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో పాటు మంత్రివర్గంలో చోటు కల్పించాలని అధిష్టానం పెద్దల దగ్గర పైరవీ చేసినా అక్కడ పెద్దగా సానుకూల స్పందన రాలేదట.

### జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 15న రామకృష్ణ లో ప్రాంగణ నియామకాలు/జాబ్ మేళా



**జగిత్యాల డిసెంబర్ 13:**

స్థానిక రామకృష డిగ్రీ & పీజీ కళాశాల ఆవరణలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ మరియు రామకృష డిగ్రీ & .పి.జి కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 15న క్యాంపస్ డ్రైవ్ మరియు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ యాద రామకృష? ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థ టెక్ మహీంద్రా తో పాటు ఎనిమిది బహుల జాతి కంపెనీలు పాల్గొంటున్నట్లు వివరించారు. ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. జాబ్ మేళా వివరాలతో కూడిన గోడ పత్రికను కళాశాల ఆవరణలో కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపాల్ కోక్కుల రాజేందర్ ,ప్లేస్మెంట్ ఆఫీసర్ బి. మల్లేశం, మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు పవిత్ర, శివ మరియు కళాశాల సిబ్బంది ఆవిష్కరించినారు. ఈ ప్రాంత విద్యార్థులు ఐట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని మరిన్ని వివరాలకు 8499807141,7893186719 ఫోన్ నెంబర్ల ద్వారా సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# అయ్యప్ప స్వామి అరట్టు మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్





**వేములవాడ డిసెంబర్ 13:**

వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లోగల అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించిన స్వామి వారి ఆరట్టు ఉత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు స్వామి వారిని దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని వేడుకొన్నారు

# రాబోయే సమ్మక్క సారలమ్మ జాతరకు వేములవాడలో విస్తృత ఏర్పాట్లు



**వేములవాడ డిసెంబర్ 13:**

రాబోయే సమ్మక్క సారలమ్మ జాతరకు వేములవాడకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయ పరిసర ప్రాంతాల్లో పలు మౌలిక సదుపాయాలను సిద్ధం చేస్తున్నారు.పార్కింగ్ ప్రాంతాల్లో తగిన విధంగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి, భక్తులు సేద తీరేందుకు చెరువు ప్రాంతాన్ని నీటితో నింపుతున్నారు. అదేవిధంగా క్యూలైన్లను రంగులు సక్రమంగా ఏర్పాటు చేయడంతో పాటు, శుభ్రమైన మరుగుదొడ్ల సదుపాయాలు కల్పిస్తున్నారు.భక్తులకు తాగునీరు, విశ్రాంతి మరియు భద్రతకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, జాతరను సజావుగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు.

# గ్రేటర్ లోపునర్విభజన లొల్లి...




**హైదరాబాద్ :** సినిమాలో ఏదో మ్యాప్ ముందు పెట్టుకుని ముక్కలుముక్కలు చేసి పంచుకున్న సీన్ గుర్తుస్తోంది గ్రేటర్‌లోని వార్డుల విభజన చూస్తే. ఓ ప్రాతిపదిక అంటూ లేకుండా గ్రేటర్ మ్యాప్ ముందు పెట్టుకుని గీతలు గీస్తూ వార్డుల విభజన చేశారంటూ ఆరోపణలు వస్తున్నాయి.గ్రేటర్ ని ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో పాలన మొత్తం బల్దియా ఆధ్వర్యంలోకి వచ్చింది.వార్డుల పునర్విభజన చేసిన అధికారులు 150 నుంచి 300 వార్డులకు పెంచారు. ఈనెల 9వ తేదీ నుంచి అధికారికంగా ఏడు రోజులపాటు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు. అయితే వార్డుల విభజన మ్యాపులు..జనాభా లెక్కలు ఏవీ పరిగణనలోకి తీసుకోకుండా తోచినట్లు విభజన చేశారంటూ విమర్శలు వస్తున్నాయి. ఓల్డ్ సిటీలో ఎంఐఎంకు అనుకూలంగా వార్డులను విభజించారంటూ బీజేపీ ఆరోపిస్తోంది.గ్రేటర్‌లో 20 మున్సిపాలిటీలు..ఏడు కార్పొరేషన్ల విలీనం తర్వాత.గ్రేటర్ ని మూడు విభాగాలు డివైడ్ చేస్తారని టాక్ నడిచింది. కానీ అందరి అంచనాలకు విరుద్దంగా.. హైదరాబాద్ లో 150 వార్డులను 3వందలకు పెంచింది సర్కార్. అయితే వార్డుల విభజనపై రాజకీయ పార్టీలు గుర్రుగా ఉన్నాయి. వార్డుల విభజనపై ఎంఐఎం శాసనసభ్యులు, కార్పొరేటర్లు అక్బరుద్దీన్ ఓవైసీ ఆధ్వర్యంలో కమిషనర్‌తో భేటీ అయ్యారు. తమ ప్రాంతాల్లోని పలు వార్డుల విభజనపై వారు కమిషనర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదులు చేశారు.వార్డ్ హద్దులు క్లియర్‌గా లేవనేది రాజకీయ పక్షాల వాదన. ప్రధానంగా సెంట్రల్ సిటీలో వార్డుల సంఖ్య కొంత పెరిగింది. ఇక విలీన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను ఒకటి రెండు వార్డులుగా మాత్రమే విభజించారు. అయితే ఇందులో జనాభాను ప్రాతిపదికగా తీసుకొని వార్డుల విభజన చేశామని అధికారులు చెబుతున్నప్పటికీ ఆ అంశంలో క్లారిటీ లేదట. మరోవైపు నాచురల్ బౌండరీస్ అనుసరించి వార్డును విభజించామని అధికారులు చెబుతున్నారు. వాటి విషయంలోనూ లోకల్ లీడర్లకు క్లారిటీ రావడం లేదు. తమ డివిజన్‌లో తమకే తెలియని నేచురల్ బౌండరీస్‌ను అధికారులు గుర్తించి పేర్కొనడంతో నోరువెళ్లబెట్టడం కార్పొరేటర్ల వంతు అవుతోందివార్డుల విభజన వైశాల్యాన్ని బట్టి చేశారా జనాభాను బట్టి చేశారా అన్నదానిపై క్లారిటీ లేదు. ఈ విషయంలో డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులకు కూడా క్లారిటీ లేకపోవడంతో..వారు కార్పొరేటర్లు, పొలిటికల్ లీడర్లు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారట. అటు కొత్తగా వచ్చిన కమిషనర్ కూడా క్లారిటీ ఇవ్వలేక ఎవరికీ అందుబాటులోకి రావడం లేదంటున్నారు పలువురు కార్పొరేటర్లు.ఏ వార్డులో ఎంత జనాభా ఉన్నారు..? ఏ వార్డు వైశాల్యం ఎంత.? అనేది చెప్పేవారే లేరట. పైగా వార్డ్ బౌండరీలను ఈజీగా గుర్తించేలా మ్యాపులను కూడా విడుదల చేయలేదు. దాంతో డీలిమిటేషన్‌పై గందరగోళ పరిస్థితి కొనసాగుతోంది. వార్డుల బౌండరీల విషయంలో రెండు మూడుసార్లు మార్పులు చేర్పులు జరిగినట్లు టాక్. కొందరు రాజకీయ నేతల ఒత్తిడితోనే వార్డుల హద్దులను మార్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇక పాత గ్రేటర్ పరిధిని..విలీన మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలోకి రాకుండా..బల్దియా అధికారులు జాగ్రత్త పడ్డట్లు కనిపిస్తుంది. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని డివిజన్లను అదే ప్రాంతంలో పునర్విభజన చేశారు. పక్కనే ఉన్న బోడుప్పల్, ఫీర్జాదిగూడ కార్పొరేషన్ల పరిధిలో గతంలో 58 వార్డులు ఉన్నాయి. కానీ ఇప్పుడు ఫిర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో రెండు వార్డులు..బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో రెండు వార్డులను మాత్రమే ఏర్పాటు చేశారు. అంటే అప్పటికే ఉన్న లోకల్ బాడీల పరిధిలో మాత్రమే ఈ విభజన జరిగింది తప్ప అన్నింటిని ఒక్కదగ్గరకి చేర్చి విభజించలేదన్న వాదన వినిపిస్తోంది.మరోవైపు ఇప్పటికే ఉన్న ఆరు జోన్ల పరిధిలో ఉన్న వార్డుల సంఖ్య ఎంత పెరిగింది..ఏయే వార్డు రెండు వార్డులుగా విభజన అయిందన్న అంశాలపై క్లారిటీ లేదు. ఏ వార్డులో ఎంత జనాభా ఉంది అన్న అంశంలో స్పష్టత లేకపోవడంతో బీజేపీ డీలిమిటేషన్‌ను తప్పుబడుతుంది. వార్డుల విభజన మ్యాపులు లేకపోవడంతో తమ అభ్యంతరాలను సూచనలను చెప్పేందుకు ఆస్కారం లేకుండా పోతుందనేది రాజకీయ పార్టీల వాదన. అయితే పొలిటికల్ ప్రెజర్ వల్లే అధికారులు వార్డుల మ్యాప్‌లు, బార్డర్లలో విషయంలో ఇష్టారీతిన నిర్ణయాలు తీసుకున్నారనే ప్రచారం జరుగుతోంది. డీలిమిటేషన్ గందరగోళానికి ప్రభుత్వం ఎలా ఫుల్ స్టాప్ పెడుతుందో చూడాలి మరి.

# గేమ్ ఛేంజర్ కానున్న 13 ప్రాజెక్టులు



హైదరాబాద్ : తెలంగాణ రైజింగ్ విజన్ -2047 డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్లోబల్ సమ్మిట్ వేదికగా ఆవిష్కరించారు. సమ్మిళత, సుస్థిర అభివృద్ధితో పాటు ప్రజల ఆశలు, ఆకాంక్షలు, అవసరాలు, సామర్థ్యాలకు అనుగుణంగా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం 10 వ్యూహాలను ఈ విజన్ డాక్యువెంట్‌లో పొందుపర్చారు.మూడు మూల స్తంభాలైన ఆర్థిక వృద్ధి, సమ్మిళిత అభివృద్ధి, సుస్థిర అభివృద్ధి సాయంతో తెలంగాణలో 13 గేమ్ చేంజర్ ప్రాజెక్టులను తీర్చిదిద్దడం ద్వారా 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోటీ పడడం కాకుండా ప్రపంచంలోనే ఉత్తమ నగరాలతో పోటీపడే విధంగా హైదరాబాద్ నగరాన్ని, తెలంగాణ రాష్ట్రంను తీర్చిదిద్దేందుకు గేమ్ చేంజర్ ప్రాజెక్టులను ఎంచుకున్నామని చెప్పారు.మూడు మూలస్తంభాలివే.. ఆర్థిక వృద్ధి : ఆవిష్కరణలు, ఉత్పాదకతల పునాదులపై జరిగే అభివృద్ధి ఆధారంగా క్యూర్-ప్యూర్-రేర్ విధానంతో మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రూపకల్పన. సమ్మిళిత అభివృద్ధి : ఈ వృద్ధి ఫలాలను యువత, మహిళలు, రైతులు, అట్టడుగున ఉన్న వర్గాలు, సమాజంలో అన్ని వర్గాలకు అందించడం.సుస్థిర అభివృద్ధి : హరిత మార్గంలో 2047 నాటికి అన్ని రంగాల్లో సుస్థిరత.13 గేమ్ చేంజర్ ప్రాజెక్టులివే.. భారత్ ఫ్యూచర్ సిటీ మూసీ పునరుజ్జీవనం డ్రైపోర్టుడ్రైపోర్టు నుంచి కృష్ణపట్నం పోర్టు వరకు 12 లేన్ల ఎక్స్‌ప్రెస్‌వే బెంగళూరు, అమరావతి మీదుగా చెన్నైకు హైదరాబాద్ నుంచి బుల్లెట్ ట్రైన్ కారిడార్లు ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్ మధ్యలో తయారీ రంగం అభివృద్ధి రీజనల్ రింగు రోడ్డు ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్‌లను కలుపుతూ రేడియల్ రోడ్లురీజనల్ రింగ్ రైల్వే వ్యవసాయ భూములకు గ్రీన్ ఎనర్జీ ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్స్ గ్రీన్ ఎనర్జీ హబ్స్ ఎలక్ట్రానిక్ వాహనాలను పెద్ద సంఖ్యలో వినియోగించడం

# లోకాయుక్త కోసం అన్నాహజారే దీక్ష



**న్యూఢిల్లీ :** సామాజిక కార్యకర్త అన్నాహజారే మరోసారి నిరాహార దీక్ష చేపట్టనున్నట్టు ప్రకటించారు. తన స్వగ్రామం మహారాష్ట్రలోని రాలేగావ్ సిద్ధిలో జనవరి 30న దీక్ష చేస్తున్నట్టు తాజాగా వెల్లడించారు. లోకాయుక్త చట్టం అమలు విషయంలో మహారాష్ట్ర సర్కారు విఫలమయ్యిందని ఆయన ఆరోపించారు. ప్రజా సంక్షేమానికి ఎంతో కీలకమైన ఈ చట్టంపై పలుసార్లు హామీలు ఇచ్చినప్పటికీ దానిని విస్మరిస్తున్నారని హజారే విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ తాను నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు అన్నాహజారే తెలిపారు. తాను చేపట్టేబోయే ఈ నిరాహార దీక్షయే చివరిది అవుతుందేమోనని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం.లోకాయుక్త చట్టం అమలు కోసం 2022లోనే అన్నా హజారే రాలేగావ్ సిద్ధిలో నిరాహార దీక్షకు దిగారు. అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న ఉద్ధవ్ ఠాక్రే ఇచ్చిన హామీతో దీక్షను విరమించారు. అనంతరం ప్రభుత్వం ఓ కమిటీ ఏర్పాటుచేసి.. బిల్లును తయారుచేసింది. ఈ బిల్లును శాసనసభ ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది. చట్టం విషయంలో ఎటువంటి పురోగతి లేకపోవడంతో క్షేత్రస్థాయిలో అమలు కాలేదని అన్నాహజారే మండిపడ్డారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు తాను ఏడుసార్లు లేఖలు రాసినప్పటికీ ఎలాంటి స్పందనా రాలేదన్నారు. అందుకే నిరాహార దీక్ష చేయాలని నిర్ణయించుకున్నట్టు స్పష్టం చేశారు. ఏళ్లు గడుస్తున్నా లోకాయుక్త చట్టాన్ని క్షేత్రస్థాయిలో ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదో తెలియట్లేదని ఆయన విమర్శించారు.కాగా, 2011లో జన లోక్‌పాల్‌పై అన్నాహజారే చేపట్టిన ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించి.. కేంద్రంలోని నాటి యూపీయే ప్రభుత్వం లోక్‌పాల్ చట్టాన్ని తీసుకొచ్చింది. అవినీతి వ్యతిరేక ఉద్యమాన్నిఢిల్లీ రామ్‌లీలా మైదానంలో మొదలుపెట్టిన సంగతి తెలిసిందే. కాలాంతరంలో జన్ లోక్ పాల్ కోసం పట్టుబట్టిన హజారే.. తన ఉద్యమాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఇక, 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీయే దారుణ ఓటమికి ఈ ఉద్యమం కూడా ఓ కారణం. బేజేపీ మ్యానిఫెస్టోలో సమర్థ లోక్ పాల్ కోసం హామీ ఇచ్చింది. కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆచరణలో ఒరగబెట్టింది ఏమీ లేదని హజారా విమర్శించారు.

# అభివృద్ధి వైపు మావోయిస్టు ప్రాంతాలు



**రాయ్ పూర్ :** రాజ్యాంగపై, ప్రభుత్వాలపై విశ్వాసం లేక.. దశాబ్దాలుగా నక్సలైట్లు, మావోయిస్టుల పేరుతో ప్రత్యామ్నాయ ఉద్యమాలు నడిపారు. అయితే మొదట్లో ఉద్యమ సిద్దాంతాలు బాగానే ఉన్నాయి. ప్రజలు మద్దతు ఇచ్చారు. కానీ క్రమంగా ఉద్యమ సిద్దాంతం దారితప్పింది. దీంతో ప్రజలు దూరమవుతు వచ్చారు. ప్రస్తుతం సంఘ విద్రోహ శక్తులుగా మారారు. దీంతో కేంద్రం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ఏరివేత చేపట్టింది. చాలా మంది ఎన్‌కౌంటర్‌లో హతమవ్వగా, వందల మంది లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. దీంతో మావోయిస్టుల కారణంగా అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాల్లో అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి.తెలంగాణ?ఛత్తీస్‌గఢ్ సరిహద్దు గ్రామం కొండపల్లి మావోయిస్టు ప్రభావిత గ్రామం. సవంత్సరాలుగా అక్కడ అభివృద్ధి జాడలేదు. ప్రాథమిక వసతులు కూడా లేకుండా ప్రజలు జీవనం సాగిస్తున్నారు. సమస్యలతో సహవాసం చేస్తున్నారు. మావోయిస్టుల అంతంతో ఇప్పుడు ఆ గ్రామంలో అభివృద్ధి ఆశలు చిగురించాయి. చెక్కించిన మావోయిస్టుల కారణంగా అనేక సంవత్సర్లుగా పెడుతూ ఉన్న ఆటంకాలు తొలగిపోయాయి. ప్రాథమిక వసతులు లేకుండా వింత పరిస్థితుల్లో జీవిస్తున్న ప్రజలకు కొత్త ఆశ కలిగింది.కొండపల్లి గ్రామానికి మొబైల్ టవర్ ఏర్పాటు కావడంతో గ్రామస్తులు సంబరాలు మొదలయ్యాయి. పలువురు దూర ప్రాంత బంధువులతో సంభాషణ జరపడం ప్రారంభించారు, సాంకేతిక పరిజ్ఞానం స్ఫూర్తిగా మారింది. గ్రామానికి రహదారులు, పాఠశాలలు, వైద్య సదుపాయాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాన్ని కొత్త దిశగా నడిపిస్తున్నాయి.తొలి మూడు అగ్రిమెంట్ల ఆధారంగా, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న ప్రత్యేక పథకాల ద్వారా కొండపల్లి వంటి గ్రామాలకు సాంకేతిక మరియు మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధికి దారి తీస్తోంది. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మూడు అగ్రిమెంట్లతో తమ భవిష్యత్ మారుతుందని సంబురాలు చేసుకుంటున్నారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నియాద్ నెల్లార్ వంటి అంటే నా గ్రామము.. నా అభివృద్ధి అనే పథకంలో భాగంగా నక్సల్ ప్రభావిత గ్రామాల్లో కొండపల్లికి మొబైల్ తీసుకువచ్చారు.

# జేఎన్టీయూలో ప్రొఫెసర్ నమ్మించి మోసం

**హైదరాబాద్ :** విద్యార్థులకు మార్గదర్శనం చేయాల్సిన స్థానంలో ఉన్న ఒక ప్రొఫెసర్, హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూలో దారుణానికి ఒడిగట్టాడు. అదే యూనివర్సిటీలో పనిచేసే ఒక గెస్ట్ ఫ్యాకల్టీ మహిళను ఉద్యోగం నుంచి తీసేస్తానని బెదిరించి.. పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఒకే సామాజిక వర్గం అంటూ నమ్మించి మోసం చేసిన ఆ కీచక ప్రొఫెసర్, బాధితురాలి కాపురాన్ని కూడా కూల్చేశాడు. బాధితురాలి ఫిర్యాదుతో కేపీహెచ్‌బీ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన విద్యా వ్యవస్థకే మచ్చ తెచ్చింది.ప్రొఫెసర్ అంటే ఉద్యోగం కాదు.. అది ఒక పవిత్రమైన బాధ్యత. రేపటి సమాజాన్ని తీర్చిదిద్దే యువతకు పాఠాలు చెప్పి.. మార్గదర్శనం చేయాల్సిన స్థానంలో ఉన్న ఒక వ్యక్తి.. ఇంతటి నీచమైన పనులకు పాల్పడటం క్షమించరాని నేరం. విద్యాబుద్ధులు నేర్పే ఆలయం లాంటి విశ్వవిద్యాలయంలో ఇలాంటి దారుణాలు చోటుచేసుకోవడం.. యావత్ మానవత్వానికే సిగ్గుచేటు. హైదరాబాద్‌లోని ప్రముఖ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీ లో జరిగిన ఒక ఘటన విద్యా వ్యవస్థకే మచ్చ తెచ్చింది.నమ్మించి మోసం...జేఎన్‌టీయూలో పనిచేసే ఒక ప్రొఫెసర్, అదే యూనివర్సిటీలో ఉన్న ఒక గెస్ట్ ఫ్యాకల్టీ మహిళపై దారుణానికి ఒడిగట్టాడు. వీరిద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందినవారమని నమ్మించి.. మొదట బాధితురాలిని తన బుట్టలో వేసుకున్నాడు. ఆ తర్వాత అసలు రంగు బయటపెట్టాడు.ఆ ప్రొఫెసర్.. నిన్ను ఉద్యోగం నుంచి తీసేస్తాను అంటూ నిత్యం బెదిరింపులకు పాల్పడుతూ.. ఆమెపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. భయంతో ఆమె ఈ విషయాన్ని ఎవరికీ చెప్పలేకపోయింది. పని ఉందనే సాకుతో బాధితురాలిని అర్ధరాత్రి వరకు తన ఛాంబర్‌లో ఉంచుకోవడం.. దీనివల్ల ఆమె భార్యాభర్తల మధ్య విభేదాలు రావడం.. చివరకు ఆ ప్రొఫెసర్ ఆమె కాపురాన్ని కూడా కూల్చేయడం జరిగింది.ఒంటరిగా ఉంటున్న బాధితురాలి నిస్సహాయతను అవకాశంగా మలుచుకున్న ఆ కీచక ప్రొఫెసర్, శారీరకంగా.. మానసికంగా మరింతగా వేధించాడు. రోజురోజుకూ ప్రొఫెసర్ వేధింపులు పెరిగిపోవడంతో.. వాటిని తట్టుకోలేకపోయిన బాధితురాలు తీవ్ర మానసిక వేదనకు గురైంది. ఆఖరికి ధైర్యం చేసి పోలీసులను ఆశ్రయించగా.. కేపీహెచ్‌బీ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.జేఎన్టీయూ లాంటి విద్యా సంస్థలో ఇలాంటి ఘటన జరగడంతో.. అక్కడ చదువుతున్న విద్యార్థులు.. పనిచేస్తున్న ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రొఫెసర్ వృత్తికి మచ్చ తెచ్చిన ఈ నిందితుడిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి దారుణాలు మరోసారి జరగకుండా ఉండాలంటే.. విద్యా సంస్థల్లో మహిళల భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం



**ఏలూరు :** ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. చింతూరు ఘాట్ రోడ్‌లో ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో 9 మంది మృతి చెందారని తెలుస్తోంది. నలుగురు పురుషులుఐదుగురు మహిళలు మృతి చెందగా, పలువురికి గాయాలయ్యాయి. మారేడుమిల్లి తులసి పాకల వద్ద ఈ ప్రమాదం జరిగింది. బస్సు చింతూరు నుంచి మారేడుమిల్లి వైపు వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 37 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. గాయపడిన వారిని వెంటనే చింతూరు నుంచి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి గురైన బస్సు నంబర్ ంఖ 39 జఓ 6543 అని అధికారులు తెలిపారు.చిత్తూరు నుండి కోటప్పకొండ,అమరావతి, మంగళగిరి,విజయవాడ, ద్వారకాతిరుమల, పాలకొల్లు, భీమవరం, పెనుగొండ, అంతర్వేది, ద్రాక్షారామం,సామర్లకోట, సింహాచలం, అరసవిల్లి, శ్రీకూర్మం, అరకు మీదుగా యాత్రికులు భద్రాచలం వెళు ్నారు. ట్రావెల్స్ బస్సులో బెంగుళూరుకు చెందిన 12 మంది, మిగతా వారు చిత్తూరుకు చెందిన వారు ఉన్నారని సమాచారం.బస్సు ప్రమాదం కారణంగా చింతూరు-మారేడుమిల్లి మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఆ మార్గంలో ప్రయాణిస్తున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్నతాధికారులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు చిత్తూరు జిల్లాకు చెందిన విఘ్నేశ్వర ట్రావెల్స్ బస్సుగా గుర్తించారు.బస్సు ప్రమాదంపై ముఖ్యమంత్రిగ్భ్రాంతిఅల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు మండలం, తులసిపాకలు ఘాట్ రోడ్‌లో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు నాయుడుగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళు ్న యాత్రికుల ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడంపై ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు.సీఎం చంద్రబాబు వెంటనే అధికారులతో మాట్లాడి, బస్సు ప్రమాదం వివరాలు, క్షతగాత్రులకు అందుతున్న సహాయం గురించి ఆరా తీశారు. బస్సులో మొత్తం 35 మంది ప్రయాణికులు ఉన్నారని, పలువురు మృతి చెందగా, గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించడానికి వారిని ఇతర ఆసుపత్రులకు తరలిస్తున్నట్లు అధికారులు వివరించారు.ఘటనా స్థలానికి తక్షణం వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని చంద్రబాబు ఉన్నతాధికారులను ఆదేశించారు. అలాగే, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఏపీ సీఎం ఆదేశించారు.

# ప్రేమే గెలిచింది..
# తల్లిపై కూతురు గెలుపు

**జగిత్యాల :** తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో తొలి విడత సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు ముగిశాయి. ఫలితాలు కూడా వచ్చేశాయి. డిసెంబర్ 11 గురువారం తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహించగా.. అర్ధరాత్రి 2 గంటల వరకు ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ పంచాయతీ ఎన్నికల్లో పలు ప్రాంతాల్లో చిత్ర విచిత్ర సంఘటనలు వెలుగు చూశాయి. వీటిలో ఓ చోట మాత్రం రసవత్తర పోరు జరిగింది. కారణం అక్కడ తల్లి, కుమార్తెలు ఇద్దరు బరిలో నిలవగా.. కుమార్తె విజయం సాధించింది.అసలు మ్యాటర్ అది కాదు ఇక్కడ. సదరు కుమార్తె ప్రేమ వివాహం చేసుకుందని.. తల్లిదండ్రులు ఆమెను ఇంటి నుంచి పంపేశారు. కొన్నాళ్లుగా మాట్లాడటం లేదు. అలాంటిది తల్లి, కుమార్తె ఇద్దరు సర్పంచి పదవికి పోటీ పడటం ఆసక్తికరంగా మారగా.. చివరకు పంచాయతీలో కూడా ప్రేమే విజయం సాధించి.. కుమార్తె గెలిచింది. ఈ సంఘటన జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలో వెలుగు చూసింది.తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు తల్లి కూతుర్లు సర్పంచ్ పదవి కోసం పోటీ పడ్డారు. గ్రామానికి చెందిన పల్లెపు సుమలత ప్రేమ వివాహం చేసుకొని అదే ఊరిలో నివాసం ఉంటోంది. తల్లి శివరాత్రి గంగవ్వ కూడా అదే గ్రామంలో ఉంటుంది. ప్రేమ వివాహం చేసుకోవడం వల్ల కూతురుతో మాటలు లేవు. వీరి గ్రామంలో సర్పంచ్ పదవికి బీసీ మహిళ రిజర్వేషన్ రాగా.. ఇద్దరు తల్లి కూతుర్లు బరిలో నిలిచారు. దాంతో, వీరిద్దరి మధ్య ప్రచార పోరు హోరాహోరీగా నడిచింది.తనని గెలిపించాలని తల్లి, కూతుర్లు ఎవరికి వారే ప్రచారం నిర్వహించారు. చివరికి తల్లిపై కూతురు నెగ్గింది. 91 ఓట్ల మెజారిటీతో సుమలత తన తల్లిని ఓడించింది. తల్లి శివరాత్రి గంగవ్వ బీఆర్ఎస్ పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థి కాగా.. సుమలత కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి. తల్లి కూతురు మధ్య పోటీలో కూతురు విజయం సాధించడం ఆసక్తికరంగా మారింది. ఈ విజయంపై సుమలత మాట్లాడుతూ.. గ్రామానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని చెప్పుకొచ్చింది. ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తానని తెలిపింది.

# మా అమ్మ మాట నిజమైంది....



నటి పూర్ణ అవును, సీమటపాకాయ్ వంటి సినిమాలతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఆ తర్వాత 'అఖండ'లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించి బ్లాక్ బస్టర్ హిట్ సాధించి తన పాపులారిటీని పెంచుకుంది. ఒకవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు డ్యాన్స్ షోలకు జడ్జిగా చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఇక కెరీర్ పీక్స్‌లో ఉండగానే.. 2022లో అక్టోబర్‌లో దుబాయ్‌కి చెందిన జేబీఎస్ గ్రూప్ ఫౌండర్ షనిద్ అసిఫ్ ఆలీని పెళ్లి చేసుకుంది. వీరికి ఓ కొడుకు కూడా ఉన్నాడు. ఇక పెళ్లి తర్వాత సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చిన పూర్ణ మళ్ళీ 'గుంటూరు కారం' మూవీలో కుర్చీ మడతపెట్టి సాంగ్‌తో రీఎంట్రీ ఇచ్చి దుమ్మురేపింది. ప్రస్తుతం పలు ప్రాజెక్ట్స్‌లో నటిస్తున్న పూర్ణ రియాలిటీ షోస్‌లో పాల్గొంటుంది. తాజాగా, పూర్ణ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. చాలా ఏళ్ల తర్వాత మళ్లీ తన శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఇవ్వడంతో తన అనుభవాన్ని పంచుకుంటూ.. "మా అమ్మ కృషి, ప్రోత్సాహం వల్లే నేను డ్యాన్సర్‌గా మారాను. పెళ్లి చేసుకునేటప్పుడు కూడా మా అమ్మ లాగా నా నృత్యానికి మద్దతు ఇచ్చే పార్ట్‌నర్ ఇవ్వాలని దేవుడిని కోరుకున్నాను. నువ్వు కోరుకున్న కలలు నెరవేరేలా చూసే వ్యక్తి నీకు భర్తగా రావాలి అని మా అమ్మ నన్ను ఆశీర్వదించింది. అటు అమ్మ కల, ఇటు నా కల భగవంతుడు నిజం చేశాడు. నా భర్త సాంప్రదాయ కుటుంబం నుంచి వచ్చినప్పటికీ నా నృత్యానికి సపోర్ట్‌గా నిలిచారు.

## ప్రపోజల్ సీక్రెట్ బయటపెట్టిన టాలీవుడ్ సింగర్...!



టాలీవుడ్ మ్యూజిక్ ఇండస్ట్రీలో గీతామాధురి అంటే తెలియనివారు ఉండరు. ఎన్నో సెన్సేషన్ సాంగ్స్ పాడి ప్రత్యేకమైన క్రేజ్ ను సొంతం చేసుకుంది. ఇక నందూతో ఆమె పెళ్లి, పిల్లలు గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే తమ ప్రపోజల్ సీక్రెట్ గురించి గీతా మాధురి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో రివీల్ చేసింది. గీతామాధురి భర్త నందు గురించి కొత్తగా పరిచయం అక్కర్లేదు. గీతామాధురి – నందు జంట టాలీవుడ్ బెస్ట్ కపుల్స్ లో ఒకరిగా నిలిచారు. తమ ప్రేమ, ప్రపోజల్ గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తమ పరిచయం ముందు ఫ్రెండ్స్ గా స్టార్ట్ అయినట్లు చెప్పారు. ముందుగా నందుకు తనే ప్రపోజ్ చేసినట్లు తెలిపారు. ప్రపోజ్ అంటే ఐ లవ్ యూ చెప్పడం కాదని, ఇద్దరి మైండ్ సెట్ మ్యాచ్ అవుతుందని చెప్పినట్లు పేర్కొన్నారు. నిదానంగా తమ మధ్య పరిచయం మీరు నుంచి నువ్వు వరకూ పెరిగిందని, ఆ తర్వాత ఒసేయ్, ఒరేయ్ వరకు, ఆపై ఏంటి బుజ్జికి వచ్చిందన్నారు.

అలా ఇద్దరి మైండ్స్, మనసులు కలిశాయన్నారు. 2014లో వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ఈ జంటకు ఒక పాప, బాబు ఉన్నారు. గీతామాధురి సింగర్ గా సెటిలవ్వగా.. నందు యాంకర్ గా, యాక్టర్ గా రాణిస్తున్నాడు. ప్రస్తుతం నందు నటించిన సైక్ సిద్ధార్థ్ సినిమా రిలీజ్ కు రెడీగా ఉంది.

## భయపెట్టే 'ఈషా'....



హర్రర్ థ్రిల్లర్ 'ఈషా' చిత్రాన్ని వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీవాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీవాస్ ఈనెల 25న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. అఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాత కేవెల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకుడు. కెవెల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ,'ఇది కేవలం హర్రర్ మాత్రమే కాకుండా థ్రిల్లర్ మూవీ కూడా' అని తెలిపారు. 'ఈ సినిమాతో కచ్చితంగా భయపెడతాం.

సినిమా చూసి రాత్రి పూట ఆంజనేయ దండకం చదువుతారు' అని బన్నీవాస్ చెప్పారు. 'సినిమా చూసి భయపడని వారు నాకు కాల్ చేయండి. శ్రీనివాస్ 'ఈషా'ని అద్భుతంగా తెరకెక్కించారు' అని వంశీ నందిపాటి చెప్పారు. హీరో త్రిగుణ్, హెబ్బా పటేల్, దర్శకుడు శ్రీనివాస్ మన్నె, నిర్మాత హేమ వెంకటేశ్వర రావు, మ్యూజిక్ డైరెక్టర్ ఆర్ఆర్ ధ్రువన్, కెమెరామెన్ సంతోష్ తదితరులు ఈ వేడుకలో పాల్గొని చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.

## అలా కథల్ని ఎంపిక చేసుకోవడమే నా స్పెషాలిటీ



కోలీవుడ్ హీరో కార్తీ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. కార్తీ అన్నగారు వస్తారు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా ఒకరోజు పోస్ట్ పోన్ అయిందని వార్తలు వినిపిస్తుండగా ఆ వార్తల్లో నిజానిజాలు తెలియాల్సి ఉంది. నలన్ కుమారస్వామి డైరెక్షన్ లో ఈ సినిమా తెరకెక్కింది. కార్తీ మాట్లాడుతూ విభిన్నమైన కథలు చేయడానికి కావాల్సిన ధైర్యం నటుడికి ఉండాలని నేను నమ్ముతానని తెలిపారు. అలాంటి ప్రయత్నాలు చేసినప్పుడే నటుడిగా ఎదిగేందుకు ఛాన్స్ ఉంటుందని ఆయన చెప్పుకొచ్చారు. సక్సెస్ సాధించామా లేదా అనేది కాదని ప్రయత్నం చేశామా లేదా అనేది ముఖ్యమని ఆయన తెలిపారు. నేను అలా చేయడం వల్లే కార్తీ అంటే ఊపిరి, ఖైదీ సినిమాలు గుర్తొస్తాయని ఆయన అన్నారు. అన్నగారు వస్తారు మూవీ కూడా అలాంటి ప్రయత్నమే అని కార్తీ కామెంట్లు చేశారు. ఈ సినిమా సూపర్ హీరోసినిమా అని ఈ సినిమా కాల్పనిక ప్రపంచంలో సాగే గాథ అని ఆయన అన్నారు.


తెలుగు, తమిళ ప్రేక్షకుల అభిరుచులు,లైఫ్ స్టైల్ వేర్వేరు కాదని ఆయన అన్నారు. ఈవారం అఖండ2 వస్తుందని అఖండ2 సినిమా కోసం నేను కూడా ఎదురుచూస్తున్నానని ఆయన చెప్పుకొచ్చారు. నేను బౌండెడ్ స్క్రిప్ట్ తో ప్రయాణం చేయడానికి ఆసక్తి చూపిస్తానని ఆయన తెలిపారు. ఖైదీ2 ఎప్పుడు వస్తుందనేది నాకు కూడా తెలియదని ఆయన తెలిపారు. సినిమా సినిమాకు కార్తీ రేంజ్ పెరుగుతున్న సంగతి తెలిసిందే.

## కమాండింగ్ యాక్షన్ హీరోయిన్



టాలీవుడ్ ఫేవరేట్ ద్వయం సత్య, దర్శకుడు రితేష్ రానా 'జెట్లీ'తో అలరించబోతున్నారు. మేకర్స్ ముందుగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సత్య ఒక విమానం పైన కూర్చుని "× ఖఎ ఽశీఅవ ఒజీష్ట్ర ఒశీఎవఽఎ" అని ప్రజెంట్ చేయడం హిలేరియస్ అనిపించింది. క్లాప్ ఎంటర్టైన్మెంట్ చిరంజీవి (చెర్రీ) , హేమలత పెద్దమల్లు నిర్మిస్తున్న జెట్లీని మైత్రి మూవీ మేకర్స్ సమర్పిస్తున్నారు. కాగా ఈ చిత్రం ద్వారా 'జెట్లీ'తో మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా హీరోయిన్‌గా టాలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. విమానం లోపల మండుతున్న పేలుడు మధ్య, చేతిలో తుపాకీ పట్టుకొని కనిపించడం ఆకట్టుకుంది. ఎగిరే శిథిలాలు, పగిలిపోయిన వస్తువులు, డ్రమాటిక్ లైటింగ్ ఆమె చుట్టూ ఉన్న ఇంటెన్స్ బ్యాక్ డ్రాప్ చూపిస్తోంది. మొత్తం లుక్ బోల్డ్, పవర్‌ఫుల్‌గా ఉండగా.. కమాండింగ్ యాక్షన్ హీరోయిన్‌గా కనిపించబోతోంది.

## రజనీకాంత్ రీరిలీజ్ సినిమా కూడా వాయిదా



డిసెంబర్ 5న విడుదల కావలసిన అఖండ–2 పోస్ట్ పోన్ అవ్వడం, డిసెంబర్ 12న సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండటంతో చాలా సినిమాల విడుదలలు వాయిదా పడ్డాయి. ఈ లిస్టులో రజనీకాంత్ రీరిలీజ్ సినిమా కూడా ఉంది. రజనీ పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 12న శివాజీ సినిమాను రీరిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేశారు. శంకర్ డైరెక్షన్లో తెరకెక్కిన ఈ కమర్షియల్ ఎంటర్టైనర్ రీరిలీజ్ ను వాయిదా వేసుకున్నట్లు అఫీషియల్ గా ప్రకటించారు. దీంతో తలైవా ఫ్యాన్స్ కాస్త నిరాశ చెందారు. సినీ మార్కెట్లో అఖండ–2 హవా నడుస్తోందని చెప్పాలి. భారీ అంచనాల నడుమ సినిమా ప్రీమియర్స్ 11వ తేదీ రాత్రి వెండితెరపై పడనున్నాయి. మరికొద్దిగంటల్లో అఖండ–2 సినిమా ఎలా ఉందన్నదీ తెలిసిపోతుంది. అభిమానుల నిరీక్షణకు ఈ సినిమా వర్త్ అనిపించేలా ఉంటుందా లేదా అన్నదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక పెయిడ్ ప్రీమియర్స్ తో పాటు, రెగ్యులర్ బుకింగ్స్ ఓపెన్ కావడంతో గంటగంటకూ అఖండ–2 తాండవం క్రేజ్ పెరుగుతోంది. గంటకు 18.5ని టికెట్లు బుక్కవుతుండటంతో సినిమాపై ఉన్న క్రేజ్ కి నిలువెత్తు నిదర్శనమని చెప్పాలి. కేవలం అభిమానులే కాదు..శంకర్ డైరెక్షన్లో తెరకెక్కిన ఈ కమర్షియల్ ఎంటర్టైనర్ రీరిలీజ్ ను వాయిదా వేసుకున్నట్లు అఫీషియల్ గా ప్రకటించారు. దీంతో తలైవా ఫ్యాన్స్ కాస్త నిరాశ చెందారు. సినీ మార్కెట్లో అఖండ–2 హవా నడుస్తోందని చెప్పాలి. భారీ అంచనాల నడుమ సినిమా ప్రీమియర్స్ 11వ తేదీ రాత్రి వెండితెరపై పడనున్నాయి. మరికొద్దిగంటల్లో అఖండ–2 సినిమా ఎలా ఉందన్నదీ తెలిసిపోతుంది.


## నా తెలుగోడు....!



డ్రీమ్ టీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హరనాథ్ పోలిచర్ల రచన, దర్శకత్వం, నిర్మాణంలో వస్తున్న 'నా తెలుగోడు' డిసెంబర్ 12న విడుదల కానుంది.హరనాథ్ పోలిచర్ల హీరోగా తెరకెక్కుతున్న సినిమాలో తనికెళ్ళ భరణి, రఘు బాబు, జరీనా వహాబ్, నైరా పాల్, రోనీ కౌలా, సుఫియా తన్వీర్ కీలక పాత్రలు పోషించారు. మల్లి సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహించగా, శివ సంగీతం సమకూర్చారు. రమణ ఎడిటింగ్ చేయగా, చంద్ర బోస్, గడ్డం వీరు పాటలు రచించారు. విడుదల తేదీ దగ్గరవుతున్న సమయంలో ఈ చిత్ర బృందం ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన హరనాథ్ పోలిచర్ల.. "నా తెలుగోడు' విషయానికి వస్తే రామారావు గారు నాకు దైవ సమానులు. ఆయన ఆశీర్వాదంతో ఈ సినిమా చేశాను. తెలుగోడు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా ఎలా మంచి కోసం పోరాడేవాడు, ప్రతిభావంతుడు, కష్టపడేవాడు అనేది చూపించాను.

ఈ సినిమాలో ప్రత్యేకంగా నాలుగు అంశాలను చూస్తాము. అమ్మ, డ్రగ్స్‌పై అవగాహన, సైనికుడు జీవితం, బాల శిశువులను కాపాడే ప్రయాణం ఈ సినిమాలో చూడబోతున్నాము. ఈ అంశాలు అన్నింటినీ ప్రేక్షకులకు అర్థమయ్యే విధంగా ఈ సినిమాలో చూస్తాం. ఈ సినిమా కోసం నా చిత్ర బృందం అందరూ నాకు ఎంతో అండగా నిలబడ్డారు. శివ మంచి సంగీతాన్ని అందించారు. ప్రేక్షకులు అందరూ డిసెంబర్ 12వ తేదీన సినిమాను చూసి, ఇందులోని అంశాలను మీ మనసులోకి తీసుకుంటారని కోరుకుంటున్నాను' అని తెలిపారు. కార్యక్రమానికి హీరోయిన్ సుఫియా తన్వీర్, హీరోయిన్ నైరా పాల్, దర్శకులు స్వరూప్, శివ నిర్వాణ, మహేష్ బాబు, మైత్రి నవీన్ తదితరులు హాజరయ్యారు.

## అద్దం ముందు భార్యాభర్తల రొమాన్స్...




మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సంక్రాంతికి రిలీజ్ కాబోతోంది.ూాం సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్ , డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ 'బెల్లా బెల్లా' చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ప్రోమోతో టీజ్ చేసిన తర్వాత మేకర్స్ సెకండ్ సింగిల్ 'అద్దం ముందు' లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. భీమ్స్ సిసిరోలియ ఓ మధురమైన మెలోడియస్ ట్రాక్‌ను అందించారు. మనసును హత్తుకునే బీట్‌లు, శ్రేయా ఘోషాల్ ఆకట్టుకునే వాయిస్ పాటను మరింత మ్యాజికల్‌గా మార్చాయి. కపిల్ కపిలన్ వాయిస్ మాధుర్యాన్ని పెంచింది. ప్రేమలో ఉన్న జంటల మనసుల మాటలను చంద్రబోస్ అద్భుతంగా రాశారు. ఒకరి కోసం ఒకరు మాత్రమే ఉన్నట్టుగా వారి ప్రేమలో ప్రతి క్షణాన్ని ఆప్యాయంగా, ఆత్మీయంగా చిత్రీకరించిన.. 'అద్దం ముందు' సాంగ్ హస్బెండ్–వైఫ్ తమ ప్రేమను వ్యక్తం చేసుకునే అద్భుతమైన మెలోడీ సాంగ్‌గా అలరిస్తోంది. ఇక ఈ సాంగ్ విజువల్ ఫీస్ట్‌లా ఉండగా.. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ, యూరప్ అందమైన లొకేషన్ల మధ్య తెరకెక్కిన ఈ పాటలో రవితేజ–డింపుల్ హయాతి కెమిస్ట్రీ అదిరిపోయింది.

Edited, Published and Owned by **Ramancharla Srikanth** & Printed by **V. Raj Kumar** at **RK PRINTERS**, # 1-7-210/2, Kamala Nagar, Opp ECIL Bus Stop, ECIL, Hyderabad, Telangana - 500062 & Published from Sri Lakshmi Narsimha Colony, Flat No.106. Balaji Nagar, Kapra, Medchal Dist., Telangana - 500087. **RNI No.: TELTEL/2023/90269**. Editor: **RAMANCHARLA SRIKANTH**, Mob: **9963708331**, Email: telanganashaan331@gmail.com